# ముదిరాజ్‌ల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యం

- 'పల్లా'ను గెలిపిస్తే జనగామ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్
- ఆశీర్వదించి గెలిపిస్తే జనగామను సమగ్రాభివృద్ధి చేస్తా..
- బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- బచ్చన్నపేటలో జనగామ నియోజకవర్గ స్థాయి ముదిరాజ్‌ల ఆశీర్వాద సభ..
- హాజరైన ఎనిమిది మండలాల ముదిరాజ్‌లు



ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

బచ్చన్నపేట, నవంబర్ 11 : సమైక్య రాష్ట్రంలో అన్ని రంగాల్లో వెనుకబడిన ముదిరాజ్‌లు తెలంగాణ వచ్చాక స్వరాష్ట్రంలో ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని, ఇదంతా సీఎం కేసీఆర్ చలవే అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో జనగామ నియోజకవర్గ స్థాయి ముదిరాజ్‌ల ఆశీర్వాద సభ జరిగింది. సభకు ఎనిమిది మండలాల నుంచి వేలాది సంఖ్యలో ముదిరాజ్ కులస్తులు తరలివచ్చారు. దీంతో గార్డెన్ ముదిరాజ్‌లతో కిక్కిరిసిపోయింది. సభకు హాజరైన బండా ప్రకాశ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఎట్లుండే పల్లెలు, నేడు ఎలా మారిపోయాయో గమనించాలన్నారు. నాడు చెరువులు ఎండిపోయి ఉపాధి లేక ముదిరాజ్‌లు వలస వెళ్లారని, నేడు గోదావరి జలాలతో కేసీఆర్ చెరువులను, కుంటలను నింపి ఉచితంగా చేప పిల్లలను ఇచ్చి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పాటు అందించారని తెలిపారు. ఇన్నాళ్లు పాలించిన కాంగ్రెస్, టీడీపీలు ఏనాడైనా ముదిరాజ్‌లు, కుర్మలు, రజకులు, నాయీబ్రాహ్మణులు, గీతకార్మికులు, పద్మశాలీల సంక్షేమాన్ని పట్టించుకున్న పాపన పోలేదన్నారు. ముదిరాజ్‌లు చేపలను మార్కెట్లకు తరలించేందుకు వాహనాలు అందించారన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున రూ. 500కోట్ల విలువ చేసే స్థలంలో ముదిరాజ్‌ల ఆత్మగౌరవ భవనం నిర్మించబోతున్నామన్నారు. ఇది కేసీఆర్ విధానమన్నారు. ముదిరాజ్‌లకు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించిన ఏకైక పార్టీ బీఆర్‌ఎస్ అన్నారు. ఎంతో మంది ముదిరాజ్‌లు రాజకీయంగా నేడు పదవులు అనుభవిస్తున్నారని తెలిపారు. తన నిధులు మొత్తం ముదిరాజ్‌ల భవనాల నిర్మాణాలకే కేటాయించినట్లు బండా ప్రకాశ్ తెలిపారు. పోలీస్ కిష్టన్న తెలంగాణ ఉద్యమంలో అమరుడైతే ఆ కుటుంబానికి ఎంతో తోడ్పాటు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ముదిరాజ్ అమరుల చరిత్ర, సంస్కృతి, విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జనగామ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడన్నారు. ఆయనను ఆశీర్వదించి గెలిపిస్తే జనగామ బంగారు తునుక అవుతుందని బండా ప్రకాశ్ తెలిపారు. బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న తనను ఆశీర్వదించి గెలిపిస్తే జనగామను సమగ్రాభివృద్ధి చేసి చూపిస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. సభకు ఇంతమంది రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మీరంతా దీవించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదేళ్లు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. జనగామలో ఫిషరీస్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ముదిరాజ్ భవనం జనగామలో నిర్మించేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. జనగామను జిల్లా చేసి, మెడికల్ కళాశాల ఇచ్చారని తెలిపారు. అంతే కాకుండా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే నిమిత్తం కంపెనీలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు జల్లి సిద్ధయ్య, కల్నల్ భిక్షపతి, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, మత్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ పిట్టల రవీందర్, జిల్లా చైర్మన్ నీల రాజు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, ముదిరాజ్ మహాసభ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చినబోయిన రేఖారాజు, జిల్లా డైరెక్టర్లు నిమ్మాల స్వామి, వద్ది వెంకటయ్య, మండల అధ్యక్షుడు గంగరబోయిన ఉప్పలయ్య, నాయకులు పరశురాములు, కిష్టయ్య, నర్సిములుతోపాటు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనుకయ్యగౌడ్, నాయకులు నరేందర్, ఉపేందర్‌రెడ్డి, జావీద్, షబ్బీర్, వినోద్, నీల యాదగిరి, నరెడ్ల బాల్‌రెడ్డి, ముశిని రాజుగౌడ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం చేస్తున్న పల్లా సతీమణి నీలిమ

## ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

### ఎన్నికల ప్రచారంలో 'పల్లా' సతీమణి నీలిమ

తరిగొప్పుల, నవంబర్ 11 : ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ కష్టాలు తప్పవని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ అన్నారు. మండల కేంద్రంలో శనివారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగామ అభివృద్ధి కావాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో రైతులు కరెంట్ లేక ఎన్నో ఇబ్బందులకు గురయ్యారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయనికి 24గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నగోని హరితా సుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీలాసంజీవ, తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, సర్పంచులు దామెర ప్రభుదాస్, అర్జుల రమ, బెల్లం రాజు, మెక్కెర బెచ్చిరాజ్ యాదవ్, అమిరిశెట్టి వీరేందర్, భూక్యా రవి, ఎంపీటీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్ నాయక్, తుపాకుల మంగ, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజుగౌడ్, బీఆర్‌ఎస్ మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్యగౌడ్, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి అనిత, మండల నాయకులు తాళ్లపల్లి పోషయ్యగౌడ్, భూస యాదయ్య, వంగ రామరాజు, సిద్ధిని మహిపాల్, నేతుల సత్తయ్య, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు మల్యాల సుధీర్, టోని పాల్గొన్నారు.

## 'కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి చేసుకుందాం'

నర్మెట : అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ తెలిపారు. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, నాయకులు పాతూరి తిరుపతిరెడ్డి, బెడుదం సుధాకర్, గోపగోని రవి, శ్రీనివాస్, కన్నెబోయిన అంజ య్య, బాలయ్య, అంజయ్య పాల్గొన్నారు.

## 'ముందు చూపుతోనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు'

జనగామ రూరల్, నవంబర్ 11 : ఎన్నికలు ఉన్నప్పటికీ ముందు చూపుతో సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని పెద్దతండా(ఎం)లో పల్లా గెలుపు కోరుతూ బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పల్లా గెలుపు కోరుతూ ప్రచారం ముమ్మురం చేశారు.

## ఆశీర్వాద సభకు తరలిన ముదిరాజ్‌లు

జనగామ రూరల్, నవంబర్ 11 : జనగామ నియోజకవర్గస్థాయి ముదిరాజ్‌ల ఆశీర్వాద సభ బచ్చన్నపేట మండల కేంద్రంలో నిర్వహించగా జనగామ మండలంలోని వివిధ గ్రామాల నుంచి ముదిరాజ్‌లు భారీగా తరలివెళ్లారు. జిల్లా ముదిరాజ్‌ల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖారాజు ఆధ్వర్యంలో పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు ముదిరాజ్ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముదిరాజ్‌ల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు. జనగామ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మత్స్యశాఖ డైరెక్టర్ నిమ్మల స్వామి పాల్గొన్నారు.

## కట్కూర్‌లో మద్యం పట్టివేత

బచ్చన్నపేట, నవంబర్ 11 : కట్కూర్‌లో అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన వెంకటయ్య ఎన్నికల కోడ్ పడగానే వ్యవసాయ బావివద్ద మద్యం నిల్వ చేశాడు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం రూ.82వేల విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, సీఐ బాబులాల్, ఎస్సైలు వంశీకృష్ణ, కంకాల సతీశ్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం మండల కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, నవంబర్ 11 : వడ్డెర సంఘం బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా శివరాత్రి రాజును ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గొలుసుల కనుకయ్య, వర్కింగ్ అధ్యక్షుడిగా శివరాత్రి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా దండుగుల రాజు, ఉపాధ్యక్షులుగా కిష్టయ్య, నర్సయ్య, యాదగిరి, కోశాధికారిగా బోదాసు ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా బోదాసు సంపత్‌లను ఎన్నుకున్నారు.

## వార్డుల్లో హోరెత్తుతున్న ప్రచారం

- బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు
- కండువా కప్పి ఆహ్వానించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, పల్లా సతీమణి నీలిమ

జనగామ, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, గులాబీశ్రేణులు ఎన్నికల ప్రచార వేగాన్ని పెంచారు. ఇంటింటికీ వెళ్లి మహిళలను కలిసి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బీఆర్‌ఎస్ సర్కారు తొమ్మిదిన్నరేండ్లు చే సిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తుచేస్తూ.. ఎన్నిక ల మ్యానిఫెస్టోలో పెట్టిన వివిధ కొత్త పథకాలు, రైతుబంధు, పింఛన్ల మొత్తం పెంపు వంటి అంశాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. శనివారం 3వ వార్డులో కౌన్సిలర్ సుధా సుగుణాకర్‌రాజు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి 150మంది చేరగా, వారికి పల్లా సతీమణి నీలిమ, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, యువజన నాయకులు రాకేశ్‌రెడ్డి కండువాలు కప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోకల జమునాలింగయ్య, మాజీ చైర్మన్ ప్రేమలతారెడ్డి, వార్డు అధ్యక్షులు అంబటి రాజయ్య, మతిన్ అబ్బాస్, బక్క రవి, విష్ణుమూర్తి, ఏదునూరి బుచ్చయ్య, కుమార్, ఖాదర్ పాల్గొన్నారు. 20వ వార్డులో కౌన్సిలర్ జూకంటి లక్ష్మి శ్రీశైలం ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అధిక మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు దామెర రాజు, ప్రధా న కార్యదర్శి జాయ శ్రీశైలం, పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ నాగులపల్లి శ్రీశైలం, మాజీ మార్కెట్ డైరెక్టర్ చిన్నం నర్సింహులు, నోముల శ్రావణ్ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి

## 'పల్లా' సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

బచ్చన్నపేట, నవంబర్ 11 : సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిలో తాము భాగస్వాములు కావాలన్న లక్ష్యంతో శనివారం మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన 20మంది బీజేపీ పార్టీ నేతలు గజ్జి శ్రీనివాస్, గజ్జి పద్మ, కోటూరి కృష్ణమూర్తి, గాడిచర్ల సత్తయ్య, కనకయ్య, వెంకటేశ్, నాగభూషణం, రవికుమార్, రవీందర్, మధు తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారికకి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, సర్పంచ్ పంజాల తారాశ్రీధర్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు శాకంపల్లి రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేశ్, మాజీ అధ్యక్షుడు కోటూరి రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు.. ఆరు అబద్ధాలే..

### బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్, నవంబర్ 11 : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఆరు అబద్ధాలేనని, కాంగ్రెస్ నాయకులు ఎన్ని గ్యారెంటీలు ప్రకటించినా తెలంగాణలో వారికి వారంటీ లేదని ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనిబారం మండలంలోని పసరమడ్ల గ్రామంలోని ఉషోదయ కన్వెన్షన్ హాల్‌లో పీసీసీ రాష్ట్ర నాయకుడు ధర్మా సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ మండలంతోపాటు జనగామ పట్టణం, బచ్చన్నపేట మండలానికి చెందిన 100మంది కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎప్‌లో చేరారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో వెంకిర్యాల–గోపరాజుపల్లి ఎంపీటీసీ శాలమ్మ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొన్నె మహేందర్‌రెడ్డి, యువజన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్నె నరేశ్‌గౌడ్, మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎండీ యాసిన్, ఎల్లంల గ్రామశాఖ అధ్యక్షుడు బిర్రు నర్సింహులు, నాయకులు కర్రె రాజశేఖర్, వగలబోయిన యాదగిరి, వెంకట్‌రెడ్డి, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేమళ్ల రాజనర్సింహారెడ్డితోపాటు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు చేరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, మండల పార్టీ అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బురెడ్డి ప్రమోద్‌రెడ్డి, మండల కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, పెంబర్తి సర్పంచ్ అంబాల ఆంజనేయులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## మృతుడి కుటుంబానికి నీలిమారెడ్డి పరామర్శ

నర్మెట, నవంబర్ 11 : లోక్యతండా బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బానోత్ రవి తండ్రి బానోత్ పాండ్యా(60) మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి పల్లా నీలిమారెడ్డి గ్రామానికి వచ్చి మృతదేహం వద్ద నివాళులర్పించారు.